ఆంధ్రభూమి

# బెలారూస్‌లో వైద్య విద్యకు అవకాశం

రాజమండ్రి, జూలై 29: తూర్పు యూరప్‌లోని బెలారూస్ దేశంలో వైద్యవిద్యను అభ్యసించేందుకు అవకాశాలు ఉన్నాయని విట్‌బిస్క్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీ వైస్‌డీన్ ఆలెనా బెలియాకోవా వెల్లడించారు. మంగళవారం ఆమె విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వ్యయంతో, ఉత్తమ ప్రమాణాలతో కూడిన వైద్యవిద్యను తమ యూనివర్శిటీలో పూర్తి చేయువచ్చన్నారు. విద్యార్థులకు పూర్తి భద్రత ఉంటుందన్నారు. మెడికో అబ్రాడ్ సంస్థ ద్వారా తమ దేశంలో వైద్యవిద్యను అభ్యసించవచ్చున్నారు. ఈ సమావేశంలో సంస్థ సిఇఒ విఆర్ రామ్, డైరెక్టర్ ఎండి అబ్దుల్ సయీద్ పాల్గొన్నారు.